


షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు　　తెలుగు దినపత్రిక




సంపుటి : 1　సంచిక : 333　ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్　ఆదివారం 16 ఫిబ్రవరి 2025　పేజీలు 8 : వెల 5/-　ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



*గత ఏడాది నవంబర్ 6 నుంచి డిసెంబర్ 25 వరకు మొదటి సారి కులగణన సర్వే నిర్వహించింది ప్రభుత్వం. బీసీ జనాభా లెక్కల కోసం ప్రభుత్వం ఈ కులగణన సర్వేను చేసింది. అందుకు సంబంధించిన వివరాలను కూడా సర్కార్ బయటపెట్టింది.*

# మరోసారి కులగణన సర్వే

- నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెండో సారి కులగణన సర్వే
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన తెలంగాణ సర్కార్
- మొదటి విడతలో కులగణన సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం
- మూడు విధాలుగా వివరాల నమోదుకు ప్రభుత్వం అవకాశం
- టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఎన్యూమరేటర్లను పిలిపించుకునే ఛాన్స్

## బీసీ కుల గణన తప్పులతడకగా సాగింది



- ఒక బీసీ ప్రధానిగా రాణిస్తుంటే అగ్రవర్ణాలు జీర్ణించుకోలేకపోతున్నాయి
- రేవంత్ రెడ్డిపై ఆర్.కృష్ణయ్య ఆగ్రహం
- మోదీ కన్వర్టెడ్ బీసీ అన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఆర్.కృష్ణయ్య
- రిజర్వేషన్లను పక్కదారి పట్టించేందుకే మోదీ కులాన్ని తెరపైకి తెచ్చారన్న ఎంపీ
- మోదీ కులం గురించి మాట్లాడినందుకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్

హైదరాబాద్

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కన్వర్టెడ్ బీసీ అంటూ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఒక బీసీ ప్రధానమంత్రి గొప్పగా రాణిస్తుంటే అగ్రవర్ణాల్లోని కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. అత్యున్నత ప్రధాన మంత్రి పదవిని బీసీ చేపడితే ఓర్వలేకపోతున్నారన్నారు. ఈరోజు విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ సంఘాల ప్రతినిధులతో కృష్ణయ్య సమావేశమయ్యారు. - మిగతా3లో



## ఏఐపై వట్టి మాటలు కాదు, గట్టి చేతలు కావాలి

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను భారత్ అందిపుచ్చుకోవడం లేదు
- వట్టి మాటలతో ప్రయోజనం ఉండదు
- "డ్రోన్లు యుద్ధరంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేశాయి
- బ్యాటరీలు, మోటార్లు, ఆప్టికల్స్ జత చేయడంలో యుద్ధభూమితో కమ్యూనికేట్ అవుతున్నాయి
- డ్రోన్లు కేవలం సాంకేతికత మాత్రమే కాదు
- బలమైన పారిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణలు
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ

## రెండు బహిరంగసభలకు రాహుల్

- రాహుల్ తో రేవంత్ భేటీ
- కులగణన ఫలితాలను వివరించినట్లుగా తెలుస్తోంది
- అలాగే డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ అంశాపైనా వివరించారు
- ఈ రెండు అంశాల ఆధారంగా తెలంగాణలో రెండు బహిరంగసభలు ఏర్పాటు
- సూర్యాపేటలో బీసీ కులగణన, మెదక్‌లో ఎస్సీ వర్గీకరణ భారీ సభలు



హైదరాబాద్/న్యూఢిల్లీ

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి .. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో టెన్ జన్‌పథ్ నివాసంలో సమావేశమయ్యారు. రాహుల్ తో భేటీ కోసం చాలా రోజులుగా చూస్తున్న రేవంత్ రెడ్డికి.. సమయం కేటాయించడంతో ఢిల్లీ వెళ్లి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను.. కులగణన ఫలితాలను వివరించినట్లుగా తెలుస్తోంది. అలాగే డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ అంశాపైనా వివరించారు. ఈ రెండు అంశాల ఆధారంగా తెలంగాణలో రెండు బహిరంగసభలు ఏర్పాటు చేయాలనుకుంటున్నామని.. వాటికి హాజరు కావాలని రేవంత్ కోరినట్లుగా తెలుస్తోంది. రాహుల్ అందుబాటును బట్టి సభల తేదీలను ఖరారు చేస్తామని తెలిపారు. - మిగతా3లో

## శేరిలింగంపల్లి సర్కిల్ కొండాపూర్ మార్తండ నగర్‌లో అక్రమ నిర్మాణాలు సీజ్

షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 15

అనుమతులు లేకుండా విచ్చల విడిగా అంతస్తుల పై అంతస్తుల నిర్మాణాలు చేసిన పలు భవనాలను శనివారం శేరిలింగంపల్లి సర్కిల్ -20 టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండ నగర్ లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ జీషాన్ సిబ్బందితో కలిసి నాలుగు భవనాలను సీజ్ చేశారు. కాలనీలో మొత్తం 36 భవనాలను గుర్తించినట్లు, ఇప్పటికే నోటీసులు సైతం అందజేసినట్లు అధికారులు తెలిపారు. అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.







## ముగింపు దశకు మహా కుంభమేళా



- యోగి ఆదిత్యనాథ్‌కు అఖిలేశ్ యాదవ్ కీలక సూచన
- కుంభమేళాకు తరలి వస్తున్న భక్తకోటి
- కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలన్న అఖిలేశ్ యాదవ్
- గతంలో మహా కుంభమేళా 75 రోజులు ఉండేదన్న మాజీ ముఖ్యమంత్రి

## ఇసుక అక్రమ రవాణా పై

# రెవిన్యూ అధికారులు నిరంతరం నిఘా పెట్టాలి

**జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ఆర్డీవోలు, తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్**

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 15** రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇసుక అక్రమ రవాణా పై నిరంతరం నిఘా పెట్టాలని జిల్లాలోని ఆర్డీవోలు, తహసీల్దార్ లను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇసుక రవాణాపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా లోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు, తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అనుమతి ఉన్న ఇసుక రీచ్ ల నుంచి మాత్రమే ఇసుకను తరలించాలని, వే బిల్, డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అనుమతి లేని వాగుల నుంచి ఇసుక తరలించకుండా నిఘా పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, ఇతర అవసరాలకు ఇసుక అవసరం ఉంటుందని తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలించే వారిపై కేసులు పెట్టాలని, ఆయా చోట్ల ఇసుకను అక్రమంగా తరలించకుండా కందకాలు తవ్వించాలని ఆర్డీవో లను,తహసీల్దార్ లను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, జిల్లాలోని పలు మండలాల తహసీల్దార్ లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం

# అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి కి గజ మాలతో ఘన సన్మానం

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 15:** రెడ్డి ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్స్ (రెపా) ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డిని గజమాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సోదరులందరూ ఐకమత్యంగా ఉండాలని, రెడ్డిల అభివృద్ధికి సంపూర్ణం సహకారాలు అందిస్తానని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి విద్యార్థుల ఉన్నత చదువులకై ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. రెపా కన్వీనర్ మోతే దేవి రెడ్డి మాట్లాడుతూ రెపా ఆశయాలైన పేద విద్యార్థులకు,పేద రెడ్డి మిత్రులకు మేము ఉన్నామని భరోసా కల్పించి వారికి చేయూత నివ్వడం,ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడం,వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన వారిని సత్కరించడం, రెడ్డి ల ఔన్నత్యాన్ని పెంచేలా నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొనుటకు సమయాన్ని, కేటాయిస్తూ రెడ్డిల అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రేపా సభ్యులు పాల్గొన్నారు.





## పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన మంద కృష్ణ మాదిగ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపిపి మకిలి ఇజ్రాయిల్

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 15:** మందకృష్ణ మాదిగ కు "పద్మ శ్రీ "అవార్డు రావడం సంతోషకరమైన సందర్భంగా ఆయనకు కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిపల్లి మండలం మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ తో పాటు తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు బంగారు దీపక్ మేడిపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దోనిపాల శంకర్ తదితరులు ఉన్నారు



## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 15:** కోరుట్ల పట్టణంలో గల బంజారా నగర్ కాలనీ వాసులు సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ 286వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సేవా లాల్ మహారాజ్ కు ధూప దీప నైవేద్యం సమర్పించారు. బంజారా నగర్ కాలనీ వాసులు మరియు ఫుల్ సింగ్ నాయక్ దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని సంత శ్రీ సేవా లాల్ మహారాజు ను ప్రార్థించారు. బంజారా నగర్ కాలనీ పెద్దలైన రాథోడ్ శంకర్, జవహర్ లాల్ సబ్ ఇన్స్పెక్టర్ సజ్జ బాలు నాయక్, గేమ్, బలరాం బిక్షపతి ప్రకాష్ జీవన్ కాలనీ వాసులు పాల్గొన్నారు.



# 'ఇంకా కోట్ల మంది వస్తున్నారు.. మహా కుంభమేళాను పొడిగించండి'

ప్రపంచంలోనే అత్యంత భారీ ఆధ్యాత్మిక సమ్మేళనం మరో 11 రోజుల్లో ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాను ఇప్పటిదాకా(శుక్రవారం సాయంత్రానికే) 50 కోట్ల మంది హాజరైనట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించుకుంది. ఇది అమెరికా, రష్యా లాంటి అగ్రరాజ్యల జనాభా కంటే అధికం. అయితే.. మహా కుంభమేళాలో పవిత్ర స్నానాలు ఆచరించేందుకు ఇంకా కోట్ల మంది ప్రయాగ్‌రాజ్ వైపు అడుగులేస్తున్నారు. ఈ క్రమంలో కుంభ మేళాను పొడిగించాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలో మహా కుంభమేళా, కుంభమేళాల రద్దీ దృష్ట్యా 75 రోజులపాటు నిర్వహించిన దాఖలాలు ఉన్నాయి!. కానీ, ఇప్పుడు నిర్వహిస్తున్న మహా కుంభమేళాతక్కువ రోజులు నిర్వహిస్తున్నారని అఖిలేష్ అంటున్నారు. మహా కుంభమేళా కోసం ఎంతో మంది ఆశగా ప్రయాగ్‌రాజ్ వైపు వస్తున్నారు. ఈ క్రమంలో వాళ్లను నిరాశపర్చడం సరికాదు. కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా అని అన్నారాయన. ఇదిలా ఉంటే.. ఈసారి మహా కుంభమేళాలో తొక్కిసలాట విషాదం నెలకొంది. జనవరి చివరి వారంలో మౌనీ అమావాస్య సందర్భంగా భక్తులు ప్రయాగ్‌రాజ్ ఘాట్‌ల వద్ద ఎగబడడంతో బారికేడ్లు విరిగిపడ్డాయి. దీంతో తోక్కిసలాట జరగ్గా ముప్పై మంది మరణించారు. అయితే.. మృతుల సంఖ్యను యూపీ ప్రభుత్వం దాస్తోందని అఖిలేష్ ఆరోపించారు. అంతేకాదు.. నిర్వహణ విషయంలో యోగి సర్కార్ విఫలైమందని, భారత సైన్యానికి కుంభమేళా బాధ్యతలను అప్పగించాలని డిమాండ్ చేశారు కూడా. మహా కుంభమేళా కోసం క్యూ కడుతున్న భక్తుల సంఖ్య తగ్గడం లేదు. రైళ్లు, బస్సులు నిండిపోయిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో దర్శనమిస్తున్నాయి. కిందటి వారం ప్రపంచంలోనే అతిపెద్ద ట్రాఫిక్ జామ్ ప్రయాగ్ రాజ్ రూట్‌లో నెలకొనడం చూశాం. ఇంకోవైపు.. జనాల తాకిడితో ప్రయాగ్‌రాజ్ సంగమ రైల్వే స్టేషన్‌ను తాత్కాలికంగా మూసేశారు. ఇదిలా ఉంటే.. జనవరి 13వ తేదీన పౌష పూర్ణిమతో మహా కుంభమేళా ఆరంభమైంది. కుంభమేళా అయినా, మహా కుంభమేళా అయినా గ్రహాల స్థితిగతులు.. శాస్త్రాలను.. తదితరాలను అనుసరించి 45 రోజులపాటు కొనసాగుతాయి. ఈ ఏడాది మహా కుంభమేళా.. ఫిబ్రవరి 26 శివరాత్రి పర్వదినంతో ముగియనుంది.



## షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం...

**మార్కెట్ చైర్మన్ కుమారుడు గౌని యుగంధర్ రెడ్డి షాపు దగ్ధం...**

**లక్షల్లో ఆస్తి నష్టం... పరామర్శించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి**





**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 15:** పెబ్బేరు మున్సిపాలిటీలో షార్ట్ సర్క్యూట్ తో మార్కెట్ కమిటీ చైర్మన్ కుమారుడు గౌని యుగంధర్ రెడ్డి షాపు గోడౌన్ లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం అర్ధరాత్రి వారి ఎలక్ట్రికల్ షాపు నుంచి ఒక్క సారిగా పొగలు రావడంతో స్థానికులు వెళ్లి తెలుపగా వారు గమనించి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే షాపు, గోడౌన్ మంటల్లో పూర్తిగా కాలిపోయింది. షాపు, గోడౌన్ లో ఉన్న పీవీసీ పైపులు ఎలక్ట్రికల్ సామాన్లు మంటల్లో పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. మంటలను అగ్నిమాపక సిబ్బంది 3 గంటల నుంచి అదుపులోకి తెచ్చారు. మంటలకు కారణం షాట్ సర్క్యూట్ కావచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది. ఈ సంఘటన అనంతరం ఎమ్మెల్యే మేఘా రెడ్డికి స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలియజేయగా మార్కెట్ చైర్మన్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సంఘటన ద్వారా ఎలాంటి దిగులు చెందవద్దని ప్రభుత్వం ద్వారా అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి రంగాపురం రామచంద్రారెడ్డి, లక్కాకుల సతీష్,గంధం రంజిత్ కుమార్,బీరం రాజశేఖర్ రెడ్డి,శివ సాయి, నరసింహనాయుడు, శివకుమార్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## మానసిక ఒత్తిడి లకు దూరంగా ఉండాలి: సైకియాట్రిస్టు డాక్టర్ ప్రహసిత్





**షణ్ముఖ వెలుగు కమలాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 15:** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ఎల్కతుర్తి లో డాక్టర్ ప్రహసిత్ విద్యార్థులు ఉద్దేశించి పరీక్షలు అనగానే విద్యార్థుల్లో ఏదో తెలియని భయం మేము పాస్ అవుతామో లేదా ఫెయిల్ అయితామో అని భయాందోళనకు గురి కాకుండా విద్యార్థులు పరీక్షలకు ముందు ఒక ప్రణాళిక తయారు చేసుకొని ఏలాంటి ఒత్తిడిలకు గురికాకుండా చదువుతూ ఉండాలి. విద్యార్థులు ఒక మంచి మార్గాన్ని ఎంచుకొని పయనించాలని అన్నారు. ఏమైనా మానసికంగా సమస్య అనిపిస్తే 14416 టెలీమానాస్ కి కాల్ చేసి మీ సమస్యను పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్. ఏ హేమలత డాక్టర్ అరవింద్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రవీందర్, హెల్త్ సూపర్వైజర్ రాంచందర్, ఏ ఎన్ ఎం. శుక్ర, స్వరూప రాణి సోషల్ వర్క్ నరేష్ ఆశ వర్కర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## లమృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్ బాబు



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఫిబ్రవరి 15:** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన అయిత రాజ్యలక్ష్మి ఇటీవల గుండెపోటు తో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి వొడితల ప్రణవ్. నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్సి ఇన్చార్జి రాధాకృష్ణ తల్లి రాజ్యలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా శనివారం వారి నివాసానికి వెళ్లి రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజ్యలక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుమారులు రాధాకృష్ణ వేణుగోపాల్ భర్త అయిత సత్యనారాయణ తో పాటు కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్ జమ్మికుంట యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్ కాంగ్రెస్ నాయకులు రాచ పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42

# శాతం సీట్లు కాదు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

**బీసీ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు కురుమూర్తి**




**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 15:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చెయ్యాలని బీసీ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు కురుమూర్తి ఆధ్వర్యం లో వనపర్తి అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం రిజర్వేషన్లు హక్కుగా ఇవ్వాలి కాని బిచ్చం ఇచ్చినట్లు ఉండకూడదని అన్నారు,అంతే గాని మా పార్టీ అధికారంలో ఉంది కాబట్టి మేము కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారంగా మా పార్టీ మాత్రమే 42 శాతం సీట్లు ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం చాలా దుర్మార్గం 42 శాతం సీట్లు ఇస్తున్నాం దమ్ముంటే బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కూడా ఇవ్వాలని చెప్పడం విడ్డూరంగా ఉంది 42 శాతం రిజర్వేషన్లను ఇస్తున్నట్లు అసెంబ్లీలో తీర్మాణం చేసి పార్లమెంటుకు పంపించి అక్కడ ఆమోదించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తు స్థానిక సంస్థల ఎన్నికల్లో మాకు హక్కుగా రిజర్వేషన్లు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో బీసీ కమిషన్ దగ్గర రిపోర్ట్ తీసుకొని బిసి కాస్ట్ సెన్స్ ఆధా రంగా 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పడం జరిగింది. సుప్రీంకోర్టు రాష్ట్రాల్లో 50 శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్ లు మించ కూడదని కానీ ఎస్సీలకు 18 శాతం ఎస్టీలకు 11 శాతం పోతే మిగిలేది 21 శాతం అంటే గత ప్రభుత్వంలో అమలైన రిజర్వేషన్ల శాతం 23 శాతం ఇప్పుడు అంతకన్నా తక్కువనే వస్తుంది మా జనాభా ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలి. కాబట్టి వెంటనే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అల్లాడి భగవంతు గౌడ్,జిల్లా నాయకులు కృష్ణ, బాలరాజు,వెంకటేష్,పట్టణ అధ్యక్షులు ఉందేకోటి అంజి, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి శివారులో వ్యవసాయ పంపుసెట్ల

# దొంగలు కుంచెపు వెంకటేష్ సాయి కుమార్ లు అరెస్టు





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి ఫిబ్రవరి 15:** జల్సాలకు అలవాటు పడి వ్యవసాయ మోటార్ లు, తాళం వేసిన ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. శనివారం మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కోరుట్ల, డివిజన్ లలోని పలు పోలీస్ స్టేషన్ ల పరిధిలో (ఎస్ఆర్ ఎస్పి) కాలువ, వ్యవసాయ బావుల్లో విద్యుత్తు మోటార్లను చోరీ చేస్తున్న ఇద్దరిని మేడిపల్లి క్రాసింగ్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మెట్ పల్లి పట్టణం ఒడ్డెర కాలనీకి చెందిన కుంచెపు వెంకటేష్, నిజామాబాద్ జిల్లా ఎడపల్లి (ఏపీఅర్) క్యాంపు నకు చెందిన సాయి కుమార్ ప్రస్తుతం మల్లాపూర్ మండలం రాఘవ పేట గ్రామంలో నివాసం ఉంటున్నారు.వీరు దొంగతనాలు చేస్తూ మోటార్లను మెట్ పల్లి పట్టణానికి చెందిన స్క్రాప్ షాప్ యజమాని అబ్దుల్ ఖాదర్ కు అమ్మే వారని తెలిపారు. వీరు ముగ్గురు ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడేవారని నిందితుల వద్ద నుంచి 30 వ్యవసాయ మోటార్లు, 30 కిలోల కాపర్ వైర్, 5 వేల నగదు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్టు తెలిపారు. స్వాధీనం చేసుకున్న మోటార్ల విలువ దాదాపు 6 లక్షల రూపాయల వరకు ఉంటుందని పేర్కొన్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన మెట్ పల్లి డీఎస్పీ ఏ.రాములు, సీఐ నిరంజన్ రెడ్డి, ఎస్సైలు శ్రీకాంత్, కిరణ్ కుమార్, అనిల్ కుమార్, రాజు ఇతర పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## యాదవ కాలనీలో

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 15:** పెబ్బేరు మండల రంగాపురం గ్రామంలో శనివారం సీసీ రోడ్డు పనులకు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ భూమిపూజ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 5 లక్షల రూపాయల నిధులతో గ్రామంలోని యాదవ కాలనీలో సీసీ రోడ్డు పనులను ఆయన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... రానున్న రోజుల్లో ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు మంజూరు చేయించి గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనుల్ని పూర్తి చేస్తామన్నారు. సిసి రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి గ్రామం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్, చిన్నోడు,ఉపాధ్యక్షులు దాది రాముడు,తిక్కారెడ్డి,కటికల ఎల్లస్వామి,దాది శేఖర్, తెలుగు బీసన్న రామాంజనేయులు,జంపన్న,సర్వల్,కారోబార్ రాము తదితరులు పాల్గొన్నారు

## మొగిలిపేట గ్రామంలో

## వార సంత ( అంగడి ) ప్రారంభం






**షణ్ముఖ వెలుగు న్యూస్ మల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 15 :**మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో శనివారం రోజున గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వార సంత ( అంగడి )ని ప్రారంభించారు. అనంతరం విడిసి సభ్యులు మాట్లాడుతూ ప్రతి శనివారం రోజున ఖానాపూర్ మెట్ పల్లి మెయిన్ రోడ్డుపై గల వేంకటేశ్వర స్వామి దేవాలయం దగ్గర వార సంత జరుగుతుంది కావున పరిసర గ్రామాల ప్రజలు మరియు చిరు వ్యాపారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విడిసి చైర్మన్ మహబూబ్ ఖాన్, గోల్కొండ బాబ్జీ, దండవేణి నర్సయ్య, రైతులు ఏలాల జీవన్, సామ సోమేష్, సామ మహేష్, కొమిరే బాజన్న, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

## దమ్మున్న పేట లో

## తాళం వేసిన ఇంటిలో పట్ట పగలే దొంగతనం



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 15:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో ఏనుగు పద్మ వ్యవసాయ పనులకు వెళ్లిన తరువాత ఇంట్లో ఉన్న తన అత్త గంగవ్వ మరియు కోడలు రష్మిత లు అదే గ్రామంలోని తన బంధువుల ఇంటికి తాళం వేసి వెళ్లిన తర్వాత ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తలుపుల బేడం విరగ్గొట్టి ఇంట్లోకి చొరబడి కప్ బోర్డ్ లో దాచి పెట్టుకున్న ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు దొంగలు ఎత్తుకెళ్లారని బాధితురాలు ఏనుగు పద్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు


## పద్మశాలి సేవా సంఘ సభ్యులను కలిసిన నిమ్స్ వైద్యులు డాక్టర్ మార్త రమేష్




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 15:** హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లి గ్రామ పద్మశాలి సేవా సంఘం భవనంలో పద్మశాలి కుల పెద్దలను కలుసుకొని వారితో ఆత్మీయ పలకరింపు, పద్మశాలి కుల ఐక్యత గురించి వివరిస్తూ త్వరలో జరగబోతున్న కుల గణన కార్యక్రమంలో అందరూ ఎన్ రోల్ మెంట్ చేయించుకోవాలని పద్మశాలీల సంఖ్యా బలం రాష్ట్ర ప్రభుత్వం తెలుసుకునే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలీల పూర్తి స్థాయి ఎన్ రోల్ మెంట్ జరగాలని అప్పుడే పద్మశాలి లకు దక్కాల్సిన రిజర్వేషన్ ఫలాలు పూర్తి స్థాయిలో అందుతాయని డాక్టర్ మార్త రమేష్ తెలిపారు .ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు శ్రీ డాక్టర్ మార్త రమేష్ ను తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ కుల పెద్దలు శాలువాతో సత్కరించి సన్మానించారు సన్మానం చేసిన పెద్ద పాపయ్య పల్లి కుల బాంధవులకు డాక్టర్ మార్త రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు సంగెం మల్లయ్య, సహాయ కార్యదర్శి కుసుమ రాజమౌళి,లీగల్ అడ్వైజర్ సుంకెనపెల్లి రాము, గౌరవ సలహాదారులు కొక్కుల రవీందర్,సంగెం వెంకటస్వామి మరియు గ్రామ కుల పెద్దలు పాల్గొన్నారు

## పలు వివాహ శుభ

## కార్యాలకు హాజరైన వొడితల ప్రణవ్ బాబు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 15:** కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు గుంటూరు పల్లె ఆర్ ఎం ఆర్ రాక్ గార్డెన్స్ లో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ ధర్మల శ్రీకాంత్ – స్వాతిల వివాహానికి, హుజురాబాద్ సువర్ణ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో రావుల సదానంద చారి (ఎలబోతరం) కుమార్తె వివాహానికి,జమ్మికుంట సౌభాగ్య లక్ష్మి ఫంక్షన్ హాల్ లో నల్లగొండ వినయ్ గౌడ్(ఇల్లంతకుంట) వివాహానికి హాజరై వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాలికలు ఉన్నత

## శిఖరాలు చేరాలంటే చదువుతో నే సాధ్యం


**–జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి**



**షణ్ముఖ వెలుగు శ్రీ రంగాపురం మండల ప్రతినిధి ఫిబ్రవరి 15:** సమాజంలో ప్రతి బాలిక ఉన్నతమైన శిఖరాలు చేరాలంటే చదువుతో నే సాధ్యమని,చదువు వజ్రాయుధం గా ఉపయోగపడుతుందని జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి పేర్కొన్నారు. శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆద్వర్యంలో భేటీ బచావో భేటి పడావో దశాబ్ది వేడుకలలో భాగంగా అమ్మాయిల పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి మాట్లాడుతూ అమ్మాయిలకు చదువు ప్రపంచాన్ని మారుస్తుందని అన్నారు.ప్రతి బాలిక ఉన్నతమైన శిఖరాలు చేరాలంటే చదువుతోనే సాధ్యమని,చదువు వజ్రాయుధంగా ఉపయోగ పడుతుందని,ప్రతి ఒక్కరు కూడా బాలిక యొక్క విద్యను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. చెట్టు ఏ విధంగా భవిష్యత్తులో పర్యావరణానికి,మనిషి జీవనానికి ఉపయోగపడుతుందో అమ్మాయి చదువు కూడా కుటుంబానికి,సమాజానికి ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమాన్ని అటవీశాఖ యొక్క సహకారంతో పాఠశాల ఆవరణలో అమ్మాయిల పేరు మీద మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ రాణి, జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ భాస్కర్, సూపర్వైజర్ వినోద, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ నంద కిషోర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

## బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 15:** అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన బైరెడ్డి దేవేంద్ర– అనంతరెడ్డి దంపతుల కుమార్తె అనిత – శ్రీనివాస్ రెడ్డిల వివాహం మోత్కూర్ మండలం మీనాక్షి ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహానికి అడ్డ గూడూరు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు మాజీ ఎంపీటీసీ పూల పల్లి జనార్దన్ రెడ్డి, అడ్డ గూడూరు ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు బోయపల్లి కంట్లం అడ్డ గూడూరు గౌడ సంఘం అధ్యక్షుడు పూజారి సైదులు, అడ్డ గూడూరు మండలం షణ్ముఖ వెలుగు విలేఖరి నోముల ఉపేందర్, గంట నరేందర్ రెడ్డి, సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆలేరు లో ఘనంగా సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవా లాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలను గిరిజన లంబాడీ సోదరులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలేరు ఎస్సై రజినీకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవమైన సేవా లాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వమే అధికారికంగా ప్రకటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఫిబ్రవరి 15 ను సెలవు దినంగా ప్రకటించాలన్నారు. ఆలేరు మండల కేంద్రంలో బంజారా భవన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరు తండాల పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

## వీర జవాన్ల జ్ఞాపకార్థం గా సైనిక గ్రూపు అన్నప్రసాద వితరణ



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 15:** పుల్వామా ఉగ్రవాదుల దాడిలో 2019 ఫిబ్రవరి 14న అమరులైన వీర జవాన్లను స్మరించుకుంటూ బ్లాక్ డే సందర్భంగా అమరులైన భారత సైనికులను తలుచుకుంటూ సైనిక గ్రూప్ ఫౌండర్స్ అరిగే లోకేష్ ముదిరాజ్ బండారి ప్రసాద్ ముదిరాజ్ కట్టెబోయిన శివకుమార్ యాదవ్ లాటి సాయి లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల మండలం సూరారం పరిధిలో కొవ్వొత్తులు ప్ల కార్డులతో నివాళులర్పించారు. అనంతరం ఆకలితో అలమటిస్తున్న నిరుపేదల ఆకలి తీర్చడం కోసం సైనిక గ్రూప్ ప్రధాన ఫౌండర్ బండారి ప్రసాద్ ముదిరాజ్ తన తండ్రి బండారి పెద్ద నర్సయ్య ముదిరాజ్ ను స్మరిస్తూ సూరారం మల్లారెడ్డి ఆసుపత్రి ఆవరణలో అన్న ప్రసాదం నీటి వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. అన్న ప్రసాదాలు స్వీకరించిన రోగులు సైనిక గ్రూప్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌస్ నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామం లో అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 15:** మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం వైఎస్ కళ్యాణి కూచిపూడి నృత్యం ప్రదర్శనలో శివాష్టకం, బాల గోపాలా తరంగం అంశాలను ప్రదర్శించారు. భువనేశ్వరి బరిక్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ఆద్యంతం అలరించింది. ఝుమ్ ఝుమ్ తనన, నమశ్శివాయ, అన్నమాచార్య కీర్తన, వినాయక కౌతం, మూషిక వాహన, మండూక శబ్దం, రామదాసు కీర్తన అంశాలను అవని, దీపాలి, అక్షర, రసజ్ఞ, నిత్య శ్రీ, దీక్షిక, శ్లోక, సహన, ఇషాన్వి, శ్రీహిత, తాన్విక, అక్షయ మొదలైనవారు ప్రదర్శించారు. ప్రముఖ నాట్య గురువులు డాక్టర్ వనజ ఉదయ్ , మరియు డాక్టర్ కిరణ్మయి బోనాల విచ్చేసి కళాకారులను అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో సిర్పూర్ కు చెందిన ముద్దంగుల కిష్టయ్య దుర్మరణం






**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 15:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని రాఘవ పేట గ్రామంలో శనివారం రోజున సాయత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సిర్పూర్ గ్రామానికి చెందిన వడ్డెర కులానికి చెందిన ముద్దంగుల కిష్టయ్య ( 60 ) తన ద్విచక్ర వాహనంపై సిర్పూర్ నుండి రాఘవ పేట వైపు వెళుతుండగా రాఘవ పేట గ్రామ చెరువు సమీపంలో గ్రామంలోకి వెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీ వెనుక వైపున తన ద్విచక్ర వాహనం ఢీ కొట్టగా తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడే ఉన్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా అక్కడికి చేరుకున్న పోలీసులు 108 వాహనంలో హుటాహుటిన మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

# ప్రపంచ దేశాలతో నేడు భారతదేశం పోటీ పడుతుంది







**- స్వదేశీ పరిజ్ఞానం, ఆలోచనలతో ముందుకెళుతూ వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తుంది**

**- దేశం ఆర్థికంగా పురోగతి సాధించాలంటే స్వదేశీ వస్తువులను కొనాలి...**

**- సామాజిక, సమరత వేదిక తెలంగాణ ప్రాంత సంయోజక్ అప్పాల ప్రసాద్ జీ**

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 15:** భారతదేశం పై ఎన్నో దేశాలు దాడులు చేసి , మన సంస్కృతిని నాశనం చేసినా నిలదొక్కుకుని, నేడు ప్రపంచ దేశాలతో అన్నింటా పోటీ పడుతుందని స్వదేశీ పరిజ్ఞానం, ఆలోచనలతో ముందుకెళ్తూ వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తుందని సామాజిక , సమరసత వేదిక తెలంగాణ ప్రాంత సంయోజక్ అప్పాల ప్రసాద్ జీ అన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాం లో భాగంగా శనివారం రోజున అంబేద్కర్ స్టేడియంలో ఇంటర్ విద్యార్థులతో నిర్వహించిన సెమినార్ కార్యక్రమానికి అప్పాల ప్రసాద్ జీ ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ ముఖ్యంగా జపాన్ దేశంపై అణుబాంబు దాడి జరిగినప్పుడు దేశం పూర్తిగా నాశనం అయిపోయిందని అందరూ అనుకున్న , కొద్ది సంవత్సరాల లోనే ఆ దేశం అన్ని రంగాల్లో అమెరికాతో పోటీ పడే స్థితికి వచ్చిందన్నారు. 250 ఏళ్లు భారతదేశ సంస్కృతిని, సంపదను దోచుకున్నారన్నారని, అయినా అన్నింటినీ తట్టుకొని నిలబడిందని, ఇది భారత దేశ గొప్పతనము న్నారు.

ప్రజల ఆలోచన విధానాల్లో మార్పు రావాలని , మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించుకుంటూ, కాపాడుకోవాలని, భారతదేశంలో పుట్టినందుకు ప్రతి ఒక్కరూ గర్వపడాలన్నారు. స్వదేశీ అంటే విదేశానికి వ్యతిరేకం కాదన్నారు. ముఖ్యంగా మన దేశంలో తయారైన వస్తువులను మనమే కొనాలని, మన డబ్బు మన దేశంలోనే ఉండేలా చూసుకోవాలన్నారు. 1947 స్వాతంత్ర అనంతరం వేద దేశంగా ఉన్న భారతదేశం అమెరికా ఇచ్చే గోధుమలు తినే పరిస్థితుల్లో ఉండేదని , నేడు 75 సంవత్సరాల తర్వాత ఆర్థిక అభివృద్ధి సాధించి 102 దేశాలకు అన్నం పెడుతుందన్నారు. 1947 లో ప్రపంచంలో 168 ఆర్థిక ర్యాంకింగ్ తో ఉన్న దేశం నేడు 5 వ స్థానంతో దూసుకుపోతుందన్నారు. దేశం ఇంకా ఆర్థికంగా బలోపేతం కావాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలన్నారు. ముఖ్యంగా దేశ సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో స్వాలంబన సాధించేందుకు స్వదేశీ జాగారణ్ మంచ్ స్వచ్ఛందంగా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమన్నారు. మన సంస్కృతి వారసత్వాన్ని రాబోయే తరాలకు అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేస్తుందన్నారు. ఇవాళ ప్రపంచీకరణ ప్రభావంతో బహుళజాతి సంస్థల తుఫాన్ లో చిక్కుకొని చిన్నచిన్న పని వారు, కులవృత్తులు, వివిధ వృత్తులు , మన పటిష్ట ఆర్థిక కేంద్రాలకు మూల స్తంభాలైన వారసంతల వంటివెన్నో విలవిలలాడుతూ కొట్టుకు పోతున్న పరిస్థితుల్లో గత మూడు దశాబ్దాలుగా దేశంలోని ఆర్థిక రంగాలన్నింటిలోనూ, మన ఆర్థిక ప్రయోజనాలను రక్షించడానికి, మన ఆర్థిక వ్యవస్థ పై విదేశీ శక్తుల ప్రభావాలకు వ్యతిరేకంగా స్వదేశీ జాగరణ మంచ్ పోరాడుతుందన్నారు.. ఆ దిశలోనే స్వదేశీ భావజాల వ్యాప్తికి , సదస్సులు , సమావేశాలు, కార్యక్రమాలతో పాటు స్వదేశీ మేళాలు నిర్వహిస్తూ మళ్లీ మనదైన సాంస్కృతిక సామాజిక ఆర్థిక రంగాల పునర్ వైభవం కోసం కృషి చేస్తుందన్నారు. స్వదేశీ మేళాలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రతి ఒక్కరు సందర్శించాలని, ఇక్కడి వస్తువులను కొనుగోలు చేసి వారికి ప్రోత్సాహం ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. సభాధ్యక్షులు, స్వదేశీ మేళా కో కన్వీనర్ కళ్లెం వాసు దేవ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం పూర్వ వైభవ స్థితికి చేరుకోవడానికి ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలన్నారు. ముఖ్యంగా దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, జీవితంలో రాణిచ్చే రంగాన్ని ఎన్నుకొని భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. అవసరానికి మించి సోషల్ మీడియాను వినియోగించవద్దని అన్నారు.

ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్కహరీష్ బాబు, ముత్యాల జగన్ రెడ్డి , వసంత్ వ్యాలీ స్కూల్ కరస్పాండెంట్ ఇనుకొండ బుచ్చిరెడ్డి, సప్తగిరి హై స్కూల్ చైర్మన్ నగేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు... సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా...

**రాజీనామా చేసి మళ్ళీ గెలవండి అని కేటీఆర్ కు సవాల్...**

**కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్,**

**సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు మండల ప్రతినిధి 15:** తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని, ఇల్లు నిర్మించుకుంటామనే భరోసా ఉన్న వారంతా ఇళ్ల నిర్మాణం చేపట్టవచ్చునని.. .సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు,రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా ప్రతి ఒక్కరికి అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని రాజీనామా చేయాలంటూ ఇటీవల కేటీఆర్ మాట్లాడిన మాటలకు ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. దమ్ముంటే తండ్రి కొడుకు, బావ ముగ్గురు రాజీనామాలు చేసి మళ్లీ గెలవాలని మీకు డిపాజిట్లు కూడా గల్లంతు కావడం ఖాయమని ఆయన సవాల్ విసిరారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించిన మీరు నేడు గ్రామ గ్రామాన హరికథలు చెప్తే నమ్మేవారు ఎవరూ లేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధికారం కోల్పోయిన నాయకులు గ్రామాల మీద పడి అబద్ధాలు ప్రచారం చేస్తూ తిరుగుతున్నారని అటువంటి వారిని ఎవరూ నమ్మరాదని ఎమ్మెల్యే సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి జడ్పిటిసి వరకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వనపర్తి మండలం,వనపర్తి పట్టణానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసి వెంకటస్వామి, వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గ్యాస్ వినియోగదారులకు అవగాహన సదస్సు







**- తల్లిదండ్రులకు విద్యార్థినిలు అవగాహన కల్పించాలి**

**- కమలా పూర్ కేజీ బీవీ విద్యార్థిని లకు అవగాహన**

**- ముఖ్య అతిథిగా రాజీవ్ కుమార్**



**షణ్ముఖ వెలుగు కమలా పూర్ మండలం ప్రతినిధి ఫిబ్రవరి 15:** హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ హాస్టల్ లో వంట గ్యాస్ వినియోగం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం మాట్ల రాజీవ్ కుమార్ మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ తీసుకునే ముందు సరిగా తూకం ఉందా లేదా చూసి తీసుకోవాలని అన్నారు. రబ్బర్ ట్యూబ్ సరిగా ఉందో లేదో చూసుకోవాలని ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రబ్బర్ ట్యూబ్ ను మార్చుకోవాలని ఆయన అన్నారు. మహిళలు వంట చేసే ముందు కిటికీలు తలుపులు తెరిచి ఉంచాలని వంట అయిపోగానే గ్యాస్ సరిగ్గా ఆఫ్ చేసామా లేదా అని ఒకటికి రెండు సార్లు చూసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ప్రిన్సిపాల్ అర్చన మరియు గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ ఎలిమి లింగయ్య, విద్యార్థినిలు, గ్యాస్ సిబ్బంది పాల్గొన్నారు